ప్రజాశక్తి

ఆదివారం 27 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పల్నాడులో కరువు ఛాయలు!

- వెంటాడుతున్న వర్షాభావం
- జూన్, జులైలో నామమాత్రం
- ఆగస్టులో తీవ్ర లోటు అల్లాడుతున్న రైతులు

సత్తెనపల్లి మండలంలో ట్యాంకర్ల ద్వారా టార్పాలిన్ పట్టాల్లో సాగునీటిని పోస్తున్న రైతులు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాను వర్షాభావం వెంటాడుతోంది. దీంతో ఖరీఫ్ సాగు ఈఏడాది ప్రశ్నార్థకంగా మారింది. పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలుసాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 1.50 లక్షల ఎకరాలలో పత్తి,ఇతర పంటలు సాగు అయ్యాయి. 3.10 లక్షల ఎకరాల్లో పత్తిసాగు అవుతుందని అంచనా వేయగా 1.36 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. గతేడాది ఇదే సమయానికి 2.65 లక్షల ఎకరాల్లో పత్తిసాగు జరగడం గమనార్హం. జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో మిర్చిసాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 12 వేల ఎకరాల్లోనేసాగు చేశారు. పల్నాడులో వరి నారుమళ్లుకూడా ఇంకా ప్రారంభం కాలేదు. 1.20 లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 2,500 ఎకరాల్లోనే వరిసాగు చేశారు. వర్షాభావంతో రైతులు సేద్యంపై తీవ్ర అయోమయంలో చిక్కుకున్నారు. ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు వస్తున్నా ఇంత వరకు 30 శాతం కూడాపంటలు వేయకపోవడం కరువు తీవ్రతను తెలియజేస్తుంది. పల్నాడుజిల్లాలో

2 లో

30వ తేదీ నుండి అక్టోబర్ 4వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల..

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 30 నుండి సెప్టెంబర్ 4వరకు తలపెట్టిన సమర భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్. బాబురావు పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యస్.యస్.చెంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయని, పేదల జీవితాలు దుర్భరంగా మారాయని చెప్పారు. నరేంద్ర మోడి అధికారానికి రాక ముందు రూ.450లు ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200లకు పెరిగిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి, రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడు తున్నారని, ఉద్యోగుల సంఖ్యను కుదిస్తూ,

2 లో

సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న విజయలక్ష్మి

బుర్రిపాలెం సర్పంచిగా

విజయలక్ష్మి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - తెనాలి : ఉప ఎన్నికలలో బుర్రిపాలెం గ్రామ సర్పంచిగా గెలుపొందిన పరుచూరి విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శి సత్య వల్లయ్య విజయలక్ష్మితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల ధ్రువీకరణ పత్రం చూపిస్తూ ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలోని టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు పెమ్మసాని జయ ప్రకాష్, పరుచూరి నరసింహమూర్తి, శ్రీనివాసరావు, పి వెంకట్రామయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం

ఎస్ఐ పోస్టులకు హాజరు అయిన అభ్యర్థులు

పర్యవేక్షించిన ఐ.జి. పాల్‌రాజ్

2 లో

ఎసి లా కాలేజీ ప్రిన్సిపల్ సీటు పై వివాదం

2లో

వీక్షణం

మార్కెట్‌ను ముంచెత్తుతున్న బయో ఉత్పత్తులు

8లో

స్థాపితం : 2001 ఫోన్ : 08644 - 235671, 235672

ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లి., తెనాలి.

(రి.నెం. A.M.C./ G.N.T./ D.C.O./ 2001/532)

కొత్తపేట, తెనాలి

సర్వసభ్య సమావేశము

తేది, సమయం : ది.17-09-2023 ఆదివారం ఉదయం గం॥ 10-00 లకు

ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లి., తెనాలి యొక్క 2022-2023 సంవత్సరపు సర్వసభ్య సమావేశము సంఘ అధ్యక్షులు శ్రీ దావులూరి లక్ష్మీకాంతారావు గారి అధ్యక్షతన ది. 17-09-2023 ఆదివారం ఉదయం 10-00 గం.లకు N.G.O. కళ్యాణ మండపం, కొత్తపేట, తెనాలి నందు జరుగును. కావున సొసైటీ సభ్యులందరు ఈ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

ఎజెండా

1. సొసైటీ యొక్క 2022-2023 సం॥ పరిపాలనా నివేదికను ఆమోదించుట గురించి.
2. సొసైటీ యొక్క 2022-2023 సం॥ ఆడిట్ రిపోర్టును ఆమోదించు విషయము.
3. 2023-2024 సం॥ అంచనా బడ్జెట్‌ను ఆమోదించు విషయము.
4. 2022-2023 సం॥ అంచనా బడ్జెట్‌కు మించి అయిన ఖర్చులను ఆమోదించు విషయము.
5. 2023-2024 సం॥ సొసైటీ లెక్కలను తనిఖీ చేయుటకు ఆడిటర్ గారిని నియమించుట గురించి మరియు వారి ఫీజును నిర్ణయించుట గురించి.
6. షేరు హోల్డర్స్‌కు 2022-2023 సం॥ నకు వారి షేరు ధనముపై వడ్డీ ఇచ్చు విషయము.
7. గుంటూరు పట్టణంలో నిర్మించుకున్న భవనము నందు గ్రౌండ్‌ఫ్లోర్‌లో మన సొసైటీ బ్రాంచిని ఏర్పాటు చేయుట గురించి మరియు పై భాగములోని మూడు అంతస్థులను అద్దెకు ఇచ్చుట మరియు నెలవారి అద్దె నిర్ణయమును ర్యాటిఫై చేయుట గురించి.
8. సెప్టెంబరు నెలలో జరుపుచున్న 2022-2023 సం॥పు సర్వసభ్య సమావేశమునకు అయ్యే ఖర్చు అనగా భోజన వసతి ఖర్చులను మన సొసైటీ భరించుట గురించి.
9. సొసైటీ బైలాస్ 10వ నిబంధన ప్రకారం ప్రస్తుతం ఆథరైజ్డ్ షేరు క్యాపిటల్‌గా ఉన్న రూ.2,00,00,000/-ల నుండి రూ.4,00,00,000/-లకు పెంచుటకు మరియు రూ.50/-లు విలువ కలిగిన 4,00,000 షేర్లకు బదులుగా రూ.50/-లు విలువ కలిగిన 8,00,000 షేర్లకు పెంచుటకు అవసరమైన విధముగా బైలాస్‌కు సవరణ చేయు విషయము.
10. అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశములు.

తెనాలి
25-8-2023

ఇట్లు
కనమర్లపూడి ఝాన్సీలక్ష్మి
సెక్రటరీ

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగాన్ని పెంచుతున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పేదలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం బాటలోనే పయనిస్తుందన్నారు. విద్యుత్ సంస్క రణల పేరుతో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం, ట్రూఅప్ ఛార్జీలు, సర్దు బాటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపుతున్నారన్నారు. ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీల అమలు, విశాఖ రైల్వేజోన్‌కు నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు పోరాడకుండా సమర్థిస్తున్నా యన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు వేసుకుని దీర్ఘకాలంగా నివాసముంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని సమావేశం తీర్మా నించింది. తాడేపల్లి మండలంలోని ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ క్రింద సుమారు 1000 ఎకరాల భూములు సాగుఅవుతుందని, మురుగునీరు పంట కాల్వల్లో కలవడంతో పంటలు నాశనం అవుతున్నాయని, పంట కాల్వల్లో మురుగు కలవకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. రాజధాని రైతులకు పెండింగ్‌లో ఉన్న వార్షిక కౌలు వెంటనే చెల్లించాలని, అసైన్డ్ భూముల రైతులకు కూడా కౌలు చెల్లించాలని, జిల్లా వ్యాపితంగా రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని, వర్షం వస్తే రోడ్లు జలమయం అవుతున్నాయని యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని, అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు పేదలకు ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో సిపియం జిల్లా నాయకులు ఎమ్.రవి, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, బి.వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి, ఎల్.అరుణ, బి.కొటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నేడు సదస్సు

జయప్రదం చేయాలని సిఐటియు నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

స్కీం, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందనిసిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి నిమ్మకూరి రమేష్ బాబు, అధక్షులు రామబ్రహ్మాచారి తెలిపారు. శనివారం పొన్నూరులో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పాలొంటారని తెలిపారు. రాష్ట్రంలో 'స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు-ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై జరిగే సదస్సులో కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి, మంత్రులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. . కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంటు చేస్తామని చెప్పి, కమిటీలు, సబ్ కమిటీలు వేసి కేవలం 5,300 మందిని మాత్రమే పర్మినెంట్ చేస్తామని చెబుతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామన వాగ్ధానం ఎక్కడా అమలుచేయలేదన్నారు. సిపియస్ రద్దు చేయలేదు. స్కీమ్ వర్కర్లు అయిన అంగన్వాడి, ఆశా, యానిమేటర్సు, ఆర్పిలు, మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోగా అధికారపార్టీ నాయకులు వేధింపులు, దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తెలిపారు. సమస్యలు పరిష్కారం కోసం నిర్వహించే సదస్సులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం

ఎస్ఐపోస్టులకు హాజరుఅయిన అభ్యర్థులు

పర్యవేక్షించిన ఐ.జి. పాల్‌రాజ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసురిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో గుంటూరు రేంజ్ పరిధిలో సివిల్ సబ్.ఇన్‌స్పెక్టర్ పోస్టులకు శనివారం నుంచి స్థానిక పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఈ పోస్టులకు మహిళలు,పురుషులు హాజరుఅయ్యారు. రేంజి ఐజి పాల్ రాజు, జిల్లా ఎస్పి ఆరీఫ్ హాఫీజ్,బాపట్ల జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ పర్యవేక్షణలో పరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐ.జి పాల్‌రాజ్ మాట్లాడుతూ పరీక్షల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పోటీలను నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసి, ఎటువంటి ఇబ్బందులు అభ్యర్థులకు కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకొని వైద్యపరమైనటు వంటి అంశాలలో తగిన ఏర్పాటు చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రాంతాలలో అంబులెన్సను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఎస్సై పోటీల పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు మొదటిగా డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి కొలత మరియు 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందేలాను లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించినట్లు రేంజ్ ఐ.జి తెలిపారు.

పల్నాడులో కరువు ఛాయలు!

(మొదటిపేజీ తరువాయి)

జూన్ నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను 106.9 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అయింది. ఆగస్టు నెలలో139.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సిఉండగా ఇప్పటి వరకు 46.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈనెలలో కనీసం 20 మిల్లీ మీటర్ల వర్షపాతం కూడా నమోదు కాకుండా మండలాల్లో శావల్యాపురం, నూజెండ్ల, నకరికల్లు, అమరావతి, వెల్దుర్తి, గురజాల, కారంపూడి ఉన్నాయి.మిగిలిన మండలాల్లో 40 శాతం వరకు వర్షపాతం నమోదు అయింది. ఈఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచి పల్నాడు జిల్లా మొత్తం ఒక మోస్తరుగానే వర్షం కురిసింది. నెలలో దాదాపు 20 రోజుల పాటు వర్షాలు పడని మండలాలు మరో 10 వరకు ఉన్నాయి. దీంతో జిల్లాలో వ్యవసాయానికి ఈ ఏడాది అనువైన పరిస్థితులు లేవు. మరో వైపు సాగర్‌ఆయకట్టు పరిధిలో కాల్వలకు ఇప్పటివరకు నీరు విడుదల చేయలేదు. ఎప్పుడు విడుదల చేస్తారోకూడా తెలియని పరిస్థితి నెలకొంది. మిర్చికి తప్పని సరిగా రెండు మూడు తడులకు నీటి అవసరం ఉంది. సాగర్ నుంచి నీరురాకపోతే మిర్చి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. సాగర్ నుంచి నీరు రాకపోవడం, వర్షాలు కూడా ఆశాజనకంగా లేకపోవడం వల్ల సాగు తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆగస్టునెల ముగుస్తున్నా పల్నాడు జిల్లాలో ఇంత వరకు 40 శాతంకూడా సాగుజరగడం లేదు. శ్రీశైలంకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో రావడంలేదు. శ్రీశైలం జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 215.80 టిఎంసిలు కాగా ప్రస్తుతం 93.58 టిఎంసిలు మాత్రమే నిల్వ ఉన్నాయి. సాగర్‌జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 312.04 టిఎంసిలు సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 153.32 టిఎంసినీరు నిల్వ ఉందని ఎగువనుంచి ప్రవాహం రాకపోవడంవల్ల సాగర్ కాల్వలకు ఇప్పట్లో నీరు విడుదల చేసే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

తెలుగుభాషాభివృద్ధికి కృషి : విజయబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో తెలుగు భాష , సంస్కృతి సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు తెలిపారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు 160 వ జయంతి వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అధికార భాష సంఘం, తెలుగు భాషాభివృద్ధి సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాష వికాస వారోత్సవాలలో పి. విజయబాబు , జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు , జాయింట్ కలెక్టర్ జి. రాజ కుమారి, అధికార భాష సంఘం సభ్యులు జి రామచంద్రారెడ్డి , కత్తి వెంకటేశ్వర్లు , రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, విభిన్న ప్రతిభావంతుల సహాయక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ , మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ లతో కలసి పాల్గొన్నారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ శరవేగంగా ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి భాష ఆటుపోట్లను ఎదుర్కొంటున్నదని , దీనికి సంబంధించి దిద్దుబాటు చర్యలలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మాతృ భాషాభివృద్ధికి కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రవాసాంధ్రులు సైతం తెలుగు భాష మీద అభిమానంతో విదేశాలలో తెలుగు భాష సంస్కృతి, సాంప్రదాయ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. తల్లి తండ్రులు సైతం పిల్లలు సంప్రదాయ కళలు నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డికి తెలుగు భాష మీద ఉన్న మక్కువను గుర్తించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయడం జరిగిందని, పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష గ్రాంధిక వాదానికి స్వస్తి చెప్పి వ్యవహారిక వాదానికి శ్రీకారం చుట్టిన భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని అన్నారు. తెలుగు భాష వికాసానికి గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన సేవలకు స్మరణీయంగా వారి జన్మదినాన్ని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. శాసన మండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు మాట్లాడుతూ తెలుగు భాష వ్యవహారిక ఉద్యమానికి పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని అన్నారు. మాతృభాష ప్రజలకు సామాన్య ప్రజలందరికి సంబంధించిందని, సమాచారాన్ని అందించే సాధనమన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులన్ని వ్యవహారిక తెలుగు భాషలోనే అందిస్తే సామాన్య ప్రజలకు సమాచారం అందుతుందన్నారు. రెండు వేల సంవత్సరాల చరిత్ర గల తెలుగు భాష జీవ భాష అని , దీనిని మరింతగా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపించాలన్నారు.

ఎసి లా కాలేజీ ప్రిన్సిపల్ సీటు పై వివాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎసి లా కళాశాల ప్రిన్సిపల్‌గా ఎవరు ఉండాలన్న అంశంపై ఏర్పడిన వివాదం శనివారం చిలికిచిలికి గాలివానగా మారింది. ప్రిన్సిపల్‌కు వైస్ ప్రిన్సిపాల్‌కు మధ్య కొనసాగుతున్న వైరం ఘర్షణకు దారితీసింది. కోర్టు ఆదేశాలతో ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న గురవయ్య నియామకం చెల్లదంటూ ఏఈఎల్‌సి బాధ్యులు పరదేశి బాబు, కరస్పాండెంట్ గడ్డం ఎలీషా తిరిగి కోర్టును ఆశ్రయించారు. విచారణ సమయంలో ప్రిన్సిపాల్‌గా గురవయ్య కొనసాగటం కుదరదని కోర్టు నిర్ణయించింది. బెంచ్ ఆదేశాలతో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ గా ఛార్జ్ తీసుకుంటున్న అమృత వర్షిణి పై గురవయ్య వర్గం దాడి చేసి గాయపర్చింది. గాయపడిన అమృత వర్షిణిని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నగరంపాలెంపోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

గాయపడిన అమృతవర్షిణీ

ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - తుళ్లూరు

కొత్త ఓట్ల నమోదు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు, మరణించిన వారి ఓట్ల తొలగింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాలరెడ్డి శనివారం పరిశీలించారు. తాడికొండ, తుళ్లూరు మండలంలోని రాయపూడి పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓట్ల చేర్పులు, మార్పులు పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా తాడికొండ పోలింగ్ స్టేషన్ నెం.63, 65 పరిధిలోని ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి తొలగించిన ఓటర్లు, మరణించిన వారి ఓట్లు తొలగింపు, కొత్త ఓటర్ల చేరిక అంశాలను గురించి ఆరా తీశారు. బిఎల్ఎలు తమ ఇళ్ళకు వచ్చి ఓట్లకు సంబంధించిన వివరాలను సేకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్‌కు స్థానికులు తెలిపారు. చనిపోయిన ఓటర్లకు సంబంధించి బిఎల్ఎ ల వద్ద ఉన్న డెత్ సర్టిఫికెట్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తుళ్ళూరు మండలం రాయపూడి పోలింగ్ స్టేషన్ నెం.20 పరిధిలో ఓటర్ల జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను కలెక్టర్ నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటికి ఓటరు

ఓటర్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం వేణు గోపాల్‌రెడ్డి

వెరిఫికేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారులు, ఎలక్ట్రోల్ అధికారులు పర్యవేక్షణలో దాదాపు పూర్తి అయ్యిందని తెలిపారు.ఇంటింటికి ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ జూలై 21 నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. దీనితో పాటు 2022, 2023 సంవత్సరంలో తొలిగించిన, నమోదు చేసిన ఓట్లకు తప్పనిసరిగా దరఖాస్తులు ఉండాలని, మార్గదర్శకాల ప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఓట్లు తొలగింపునకు సంబంధించి నోటీసులు జారీ చేసి, వారి అభ్యంతరాలు పరిగణలోకి తీసుకున్న తరువాత మాత్రమే దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. వీటిన్నింటినీ మరోసారి పరిశీలించమని ఎన్నికల సంఘం సూచిందని, దీనిలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారిగా, జిల్లా కలెక్టర్ గా కొన్ని దరఖాస్తులు ర్యాండమ్ గా తనిఖీ చేయడం జరిగిందన్నారు. తొలగించిన ఓట్లు అన్నింటికి ఫారం 7 లు తీసుకోవటం జరిగిందని, చనిపోయిన వారికి సంబంధించి డెత్ సర్టిఫికేట్లు సమర్పించారని, డూప్లికేట్ ఓట్లుకు సంబంధించి ఓటరు అనుమతితోనే ఒక చోట ఉంచి మరో చోట ఓటు తొలగించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి యం వెంకట శివరామిరెడ్డి, తాడికొండ, తుళ్లూరు తహశీల్దారులు పద్మనాభుడు, కళ్యాణి, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, బిఎల్ఓలు సుమియా, మోతీ జానీ, అబ్దుల్ ఖాదర్, యం పూర్ణ కుమారి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ఫార్మసీలో రోడ్డు ప్రమాదాల చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ ఫార్మసీ కాలేజిలో ఫార్మసీ ప్రాక్టీసు డిపార్ట్‌మెంట్ వారు, జాతీయ సేవా సంస్థ, అసోసియేషన్ ఆఫ్ ఓరల్ మక్సిలో ఫేషియల్ గుంటూరు వారు సంయుక్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే

డాక్టర్ కృతికను సన్మానిస్తున్న కాలేజి యాజమాన్యం

ఆరోగ్య సమస్యలు, వాటి చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృతిక నండూరి మాట్లాడుతూ మోటారు సైకిల్స్, స్కూటర్లపై ప్రయాణం చేస్తున్న వారు పేస్‌హెల్మెట్‌ను, కారు ప్రయాణంలో సీటు బెల్టును ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించొ చ్చన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు వారికి చేయాల్సిన ప్రథమ చికిత్సలను గురించి పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులు మద్యానికి, నిషా కలిగించే మందులకు ఎట్టి పరిస్థితుల్లో అలవాటు పడకూడదన్నారు. ప్రపంచంలో నిముషానికి ముగ్గురు ప్రమాదాల వల్ల చనిపోతున్నట్లు చెప్పారు. అనంతరం కాలేజి యాజమాన్యం ముఖ్య అతిథిని శాలువ, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం జాబ్ మేళా : డిఎఫ్ఓ రామచందర్

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరం లాంటివని వాటిని సద్వినియోగం చేసు కొని లబ్ధి పొందాలని అటవీశాఖ అధికారి రామచంద్ర అన్నారు. స్థానిక చక్రధర్ డిగ్రీ

కళాశాలలో శనివారం జరిగిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు పలనాడు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండల చైర్మన్ కుర్రి సాయి మార్కండేయ రెడ్డి అధ్యక్షత వహించారు. జాబ్ మేళాలో 15 కంపెనీలు పాల్గొనగా 150 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. మొత్తం 500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామానికి చెందిన కళ్లం శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారి సంజీవరావు జడ్పిటిసి మల్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-అచ్చంపేట

నాటు సారా విక్రయిస్తున్న భూక్య హనుమంత నాయక్ పై కేసు నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై కే మణికృష్ణ శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అచ్చంపేట మండలము, తాడువాయి గ్రామ సమీపంలో గల అడవిలో తాడువాయి గ్రామానికి చెందిన భూక్యా హనుమంతు నాయక్ అనే వ్యక్తి నాటు సారాయి తయారు చేసుకొని దానిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. అతని వద్ద గల 5 లీటర్లు నాటు సారాయిని స్వాదీనపరుచుకొని కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు పంపి నట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా నాటు సారాయి కాచినా, గ్రామాలలో అమ్మినా పోలీసులకు సమాచారం అందించాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

మిస్సింగ్ ఫోన్ అందజేత

ప్రజాశక్తి -పెదకూరపాడు

మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన వాలంటీర్ కంచర్ల సురేష్ తన రెడ్మీ మొబైల్ ఫోన్ పోయిందని జూలైలో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఈ ఐ ఆర్ వెబ్‌సైట్‌లో మొబైల్ మిస్సింగ్ సమాచారమును అప్లోడ్ చేయటం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా ఐటీ కోర్ సహాయంతో బాధితుడు సురేష్ మొబైల్‌ను ట్రేస్ చేసి అతనికి శనివారం అందజేశారు.

ఈశ్వర్ గుప్తాను సన్మానిస్తున్న అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా మా క్లయింట్లు కొల్లి సీతారామయ్య గార్ల కుమారులు 1) కొల్లి రామకృష్ణ 2) కొల్లి శ్రీనివాసరావులు పిడుగురాళ్ళ పట్టణ వాస్తవ్యులు వారి సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని మా క్లయింట్లు ది.05-05-2023న కొని అదే తేది 5-5-2023న విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని బయానాగా, కొంత మొత్తం నగదును, నలగోర్ల హనుమయ్య గారి కుమారుడు కొండలు, నెమలిపురం గ్రామము, రాజుపాలెం మండలం, పల్నాడుజిల్లా అను వారికి చెల్లించి, మిగిలిన విక్రయ ధనం ఈ పేపరు ప్రకటన వెలువడిన వారంరోజుల లోపు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకొన గల నిర్ణయం. ఈ క్రింది తెలిపిన షెడ్యూల్ ఆస్తిని నలగోర్ల హనుమయ్య కొడుకు కొండలుకు తన పూర్వీకుల వలన సంపాదించబడి వారసత్వ రీత్యా జాయింటుగా సంక్రమించబడిన స్థిరాస్తి ది. 25-4-1997న భాగపంపిణీ జాబితా ద్వారా తన వాటాగా మరియు తన తల్లిగారి మరణానంతరం తన వాటాగా వచ్చిన స్థిరాస్తి వెరశి 0.80 సెంట్లు భూమిని, నలగోర్ల కొండలు మా క్లయింట్లుకు అమ్మియున్నారు. పై తెలిపిన 0.80 శెంట్లకు, సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైన ఎటువంటి జప్తులు క్లయిమ్‌లు, లీజులు, ఛార్జీలు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు వున్న యెడల, నేటి నుండి ఏడు దినములలోపు ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు మా క్లయింట్లు బాధ్యులు కారు.

షెడ్యూలు:

పల్నాడుజిల్లా, నరసరావుపేట, ఆర్.డి. పిడుగురాళ్ళ ఎస్.ఆర్.ఓ. రాజుపాలెం మండలం, నెమలిపురం గ్రామ పంచాయతీలోని గ్రామ డి.నెం. 155/1ఎ రు య.17.52 శెంట్లులో య.2.41 శెంట్లులో నలగోర్ల హనుమయ్య కుమారుడు కొండలుకు హక్కు కలిగినటువంటి 80 శెంట్లు స్థిరాస్తి మెరక భూమికి హద్దులు:

తూర్పు- కొర్రకూటి రామయ్యగారి భూమి
దక్షిణం - బత్తుల సుబ్బయ్యగారి భూమి
పడమర - కొల్లి రామకృష్ణ, కొల్లి శ్రీనివాసరావు అను మా క్లయింట్లు భూమి
ఉత్తరం - కొల్లి రామకృష్ణ, కొల్లి శ్రీనివాసరావు అను మా క్లయింట్లు భూమి

చిరునామా :
కంభంపాటి కోటేశ్వరరావు,
బి.కాం., ఎల్ఎల్.ఎం.,
అడ్వకేట్ అండ్ నోటరీ,
పిడుగురాళ్ళ పట్టణం, పల్నాడుజిల్లా.
సెల్ నెం.**94403 82995.**

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 889/2022, O.S. 282/2022

Between:
కనకాల శుభ సూరి వెంకటేష్...పిటీషనరు / వాది
మరియు
గుద్దటి దేవి వగైరాలు...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

3వ రెస్పాండెంటు / 3వ ప్రతివాది :
గుద్దటి రోహిత, D/o. గుద్దటి నాగయ్య (లేటు), వయస్సు 23 సం॥లు, డో.నెం. 12-77, YSR విగ్రహం ప్రక్కన పల్లిలో (SC పేట), వేజెండ్ల గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు PJCJ.

పై నెంబరు I.A. 889/2022లో 3వ రెస్పాండెంట్‌కు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా Avoid చేయుచున్నారు. 3వ రెస్పాండెంట్‌కు నోటీసులు అమలు జరుపు నిమిత్తం **ది. 18-9-2023 తేదీనకు** వాయిదా అయివున్నది. కాబట్టి 3వ రెస్పాండెంట్‌కు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల పైన వివరించిన **ది. 18-9-2023 తేదీన ఉదయం గం.10-30 ని॥లకు** మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు కోర్టువారు తీర్పు నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్, అడ్వకేట్
రామచంద్రపురం.
సెల్: 94408 86797
రామచంద్రపురం
ది.25-8-2023

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 282/2022

Between:
కనకాల శుభ సూరి వెంకటేష్ ...వాది
మరియు
గుద్దటి దేవి వగైరాలు ...ప్రతివాదులు

3వ ప్రతివాది :
గుద్దటి రోహిత, D/o. గుద్దటి నాగయ్య (లేటు), వయస్సు 23 సం॥లు, డో.నెం. 12-77, YSR విగ్రహం ప్రక్కన పల్లిలో (SC పేట), వేజెండ్ల గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు PJCJ.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా Avoid చేయుచున్నారు. 3వ ప్రతివాదికి అమలు జరుపు నిమిత్తము **ది. 18-9-2023 తేదీనకు** శ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. కాబట్టి 3వ ప్రతివాదికి ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ పైన వివరించిన **ది. 18-9-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టునందు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టువారి తీర్పు నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్, అడ్వకేట్
రామచంద్రపురం.
సెల్: 94408 86797
రామచంద్రపురం
ది.25-8-2023

కృషి, పట్టుదలతో విజయం సాకారం

ప్రజాశక్తి-గుంటూరు

చలపతి ఫార్మసీ కాలేజిలో శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కర్నాటక, కృపానిధి ఫార్మసీ కాలేజి ఫార్మాస్యూటిక్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ యం.ఈశ్వర్ గుప్తా హాజరై సీక్రెట్ ఆఫ్ సక్సెస్ అనే అంశంపై ప్రసంగించారు. విజయం ప్రతి ఒక్కరి లక్ష్యమని, జీవితం సవాళ్లు, అవకాశాలతో నిండి ఉంటుందన్నారు. కృషి, అంకితభావం మాత్రమే విజయప్రయాణంలో ఏకైక మంత్రం అని అన్నారు. ఉద్వేగ భరితంగా, కష్టపడి పనిచేయాలనే సంకల్పం లేకుండా, ఎవరూ విజయం సాధించలేరని అన్నారు. జీవితంలో విజయానికి మరో ముఖ్యమైన రహస్యం ఓపెన్‌మైండ్ కలిగి ఉండటం అన్నారు. మూసిన మనసుతో ఉన్న వ్యక్తులు తనచుట్టూ ఉన్న ప్రతి విషయాన్ని అనుమానంతో చూస్తారని, వారు జీవితంలో అనుభవాల గురించి, వ్యక్తుల ఆలోచనలను కనుగొనడానికి ఎన్నడూ ప్రయత్నించరని, ఇతరుల కంటే జీవితంలో వారి సొంత అనుభవాన్ని చాలా ఉత్తమంగా భావిస్తారన్నారు. వారు తమ సొంత అంతర్గత ఆలోచన పరిస్థితిని అంచనా వేయటం ద్వారా ప్రతి నిర్ణయాన్ని తీసుకుంటారన్నారు. కార్యక్రమం అనంతరం ఈశ్వర్ గుప్తాను కాలేజి అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘం సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

ఇఐపి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాల : మంత్రి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా స్థానిక వైద్యశాలను తీర్చిదిద్దినట్లు రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు అన్నారు . శనివారం ఆయన స్థానిక ఏరియా వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇఐపి కేంద్రాన్ని పారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నటు చెప్పారు. గతంలో రోగులు ఒపి కోసం గంటల తరబడి లైన్‌లో వుండాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు ఇఐపి సౌకర్యంతో ప్రజలకు ఆ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఉద్యోగులకు అవసరమైన ఇ హెచ్ ఎస్ కేంద్రాన్ని అందుబాటులో ఉందని, ఆసుపత్రిలో వైద్యుల కొరత లేదని అన్నారు.ఆసుపత్రిలో మురుగునీటి వ్యవస్థను ఆధునీకరించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటి నూతన నియామకం త్వరలో చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుత కమిటీలో ఉన్న డైరెక్టర్ కొత్త రామకృష్ణ ను కొనసాగేలా చూస్తానని అన్నారు. ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించిన పలువురిని ఆయన సత్కరించారు. ఆగస్టు 15న పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును పొందిన ప్రధాన వైద్యులు లక్ష్మణరావు ను సత్కరించారు.

శంకుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పెద్ద చెరువు 1వ లైన్ లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి లు కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసరావుపేటకు 2 అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలను కేటాయించినట్లు చెప్పారు. గత నెలలో బాబా పేటలో ఒక కేంద్రాన్ని ప్రారంభించాని, ఇప్పుడు భూమి పూజ చేసిన కేంద్రాన్ని జనవరి-24 నాటికి పూర్తి చేసి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందిచేలా చర్యలు చేపటనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో నరసరావుపేట నగరపాలక కమిషనర్ రాంమోహన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రంగారావు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరులో ఆదివారం వివేకానంద విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల చైర్మన్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ వైద్య శిబిరం విజయవాడ నుండి ఎంజే నాయుడు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఫౌండేషన్ చైర్మన్ వావిలాల రజనీకాంత్ శర్మ సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళు, కండరాలు, నరాల సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని తాళ్లూరు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

సాగునీటి కోసం అవస్థలు

ట్యాంకర్ల ద్వార నీటికి కొనుగోలు చేస్తున్న రైతులు

సత్తెనపల్లి మండలంలో టార్పాలిన్ పట్టాల్లో పోసిన సాగునీటి ద్వారా మొక్కలు నాటుతున్న రైతులు, నాటువేసిన మిర్చి పొలం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సాగునీటి కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. వాణిజ్య పంటలు సాగు చేసే రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిర్చి రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సాగర్ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయకపోతే పరిస్థితి ఏంటని మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది సకాలంలో సాగునీరు విడుదల చేయటం. వాతావరణం అనుకూలించటంతో మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులకు ఆదాయం వచ్చింది. గత సంవత్సరం క్వింటా మిర్చి 18 వేల నుండి 24 వేలవరకు ధర పలికింది. ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు మిర్చి సాగు పై దృష్టి సారించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటంతో మిర్చి పంట సాగు చేయాలా వద్దా అనే మీమాంసలో మిర్చి రైతులు ఉన్నారు. గత ఏడాది సత్తెనపల్లి నియోజకవర్గంలో 21వేల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి 27వేల ఎకరాల్లో పత్తి పంటలను రైతులు సాగు చేశారు. ఈఏడాది కేవలం 15వేల ఎకరాల్లో మాత్రమే రైతులు పత్తి పంటను సాగు చేశారు. 33వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. మిర్చి నర్సరీలలో నారు పెంచిన రైతులు మిర్చి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. సాగునీరు లేక పోవటంతో బోదె కాల్వల్లో టార్పాలిన్ పట్టలు ఏర్పాటు చేసి ట్యాంకర్లు ద్వారా నీటిని కొనుగోలు చేసి వాటిని పట్టల్లో పోసి అక్కడినుండి మోటారు ద్వారా సాగునీటితో మిర్చి నాట్లు వేస్తున్నారు. ట్యాంకర్ వెయ్యి రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు . ఎకరానికి నాలుగు ట్రాక్టర్లు పడతాయని ఎకరం నాటు వేసేందుకు అదనంగా నాలుగు వేలు ఖర్చు అవుతుందని మిర్చి రైతులు వాపోతున్నారు. సాగు నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

యథేచ్ఛగా భూ ఆక్రమణలు

ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ నాయకుల ఆరోపణ

ప్రజాశక్తి-వినుకొండ

నియోజకవర్గంలో సుమారు 15 వేల ఎకరాల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆక్రమణదారులు అధికారులతో కుమ్మక్కై భూకబ్జా లకు పాల్పడ్డారని ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ నాయకులు ఆరోపించారు. నియోజక వర్గంలో యథేచ్ఛగా భూ అక్రమణలపై శనివారం స్థానిక సిపిఎం కార్యాలయ ఆవరణలోని మీటింగ్ హాల్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు ఒక సెంటు భూమి ఆక్రమిస్తే కేసులు పెట్టి వేధించే అధికారులు ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో తన కాబట్టి కోట్ల రూపాయలు రుణాలు పొంది బ్యాంకులను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఘరానా పెద్దలపై చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ముల్పూరి ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద కొనుగోలు చేసిన భూముల్లో 170 ఎకరాల పైగా ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఆ భూములు ఆక్రమణలకు గురైనట్టు స్థానిక తహశీల్దార్ లోకాయుక్త కి నివేదిక ఇచ్చారన్నారు. స్థానిక మార్కాపురం రోడ్డులోని పసుపులేరు బ్రిడ్జి సమీపంలో 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ మాఫీ ఆక్రమించడం జరిగిందని, కొంత భూమిలో డాలర్ సెట్టింగ్, మరికొన్ని పేర్లతో వెంచర్లు కూడా వేయడం జరిగిందన్నారు. వినుకొండ మండలం కొప్పుకొండ, బొల్లాపల్లి మండలం గాంధీ నగరం అనేక చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటి నాయకులు

చెరువులు ఎర్రచందనం వేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. భూ సంస్కరణ చట్టాలలో లోపాలను ఆసరాగా చేసుకొని అనేకమంది ట్రస్టుల పేరుతో కంపెనీల పేరుతో వేల ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారని అటువంటి ప్రభుత్వ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని వారి డిమాండ్ చేశారు. జలలపాలెం 175 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలపై లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన సురభి వెంకటేశ్వర్లు, హైకోర్టులో కేసు వేసిన వ్యక్తులకు భూ ఆక్రమణదారుల నుండి ప్రాణహాని ఉందని ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు వి.కోట నాయక్, పిడిఎఫ్ నాయకులు షేక్. మస్తాన్ వలి, బీఎస్పీ రాష్ట్ర నాయకులు నేరెళ్ల రాజు, జనసేన నాయకులు నిస్సంకర్ రావు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, సిపిఐ ఎంఎల్ నాయకులు సీతయ్య, జై భీమ్ పార్టీ నాయకుడు సురభి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, మాల మహానాడు నాయకులు పిడుగు విజయ్, సిపిఎం నాయకులు శివరామకష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు గార్లపాటి రమేష్, పిడతల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ స్థలాలు చూపించండి

జానపాడురోడ్డులోని ఇళ్ల స్థలాల పేదలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డుకు ఇరుపక్కల నివసిస్తున్న పేద ప్రజలందరికీ ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జానపాడు రోడ్డు లో ఇళ్ల స్థలాల పేదలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దాసరి గంగాల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలగ పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి జానపాడు రోడ్డు ఇరుపక్కల పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అక్కడ నివసిస్తున్న నిరుపేదలను ప్రభుత్వం ఉన్నపలంగా ఖాళీ చేయించాలని చూస్తోందని విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకొస్తే పేదలందరికీ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని ఆయన అన్నారు. కొంతమందికి సామూహిక గృహాలు లబ్ధిదారులుగా నమోదైనప్పటికీ ఇప్పటికీ ఆ గృహాలు నివసించడానికి యోగ్యంగా లేవని అన్నారు. తాగునీరు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేవని అన్నారు. జగనన్న కాలనీలో తానే ఇళ్లు నిర్మించి ఇస్తానని చెప్పినప్పటికీ ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని, 1,80,000 ఇళ్లు ఎలా పూర్తవుతాయని విమర్శించారు. కావున పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించే వరకు ఖాళీ చేయించవద్దని డిమాండ్ చేశారు. అధికారులు ఉన్నపలంగా ఖాళీ చేయించాలని ఆదేశాలు జారీ చేస్తే ఆయా కుటుంబాలలో వృద్ధులు, గర్భిణి నివసిస్తున్న వారికి

ఇళ్ల స్థలాల పేదలతో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశం

అద్దెకు ఇల్లు దొరికే పరిస్థితి కూడా లేదని అన్నారు. వెంటనే లబ్ధిదారులందరికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మురుగుల శంకర్రావు ,పెద్దారపు నాగేశ్వరరావు, నంది పోగు కోటేశ్వరరావు,బొజ్జ గంగ, రాజేశ్వరి, కొమ్మూరి సుశీల, దార్ల మంగమ్మ ,మొక్కపాటి కోటేశ్వరరావు,చెరుకూరి వెంకటేశ్వర్లు,రాములమ్మ,బుజ్జి చెరుకూరి రానుకోటమ్మ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని జీపుజాత

ప్రజాశక్తి - మేడికొండూరు, ఫిరంగిపురం

యానిమేటర్స్ సమస్యల పరిష్కారానికై 23 నుంచి ప్రారంభమైన యాత్ర శనివారం ఫిరంగిపురం, మేడికొండూరులో పర్యటించింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడారు. యానిమేటర్స్ కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ 62 సంవత్సరాలకు పెంచి, యానిమేటర్ల మాత్రం మూడు సంవత్సరాలు మాత్రమే పని చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణం మూడు సంవత్సరాల కాలపరిమితి జీవో రద్దు చేయా లని, యానిమేటర్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దెబొరా మాట్లాడుతూ కోళ్లు, గొర్రెలు, గేదెలు, విత్తనాలు టార్గెట్స్ పెట్టి బలవంతంగా అమ్మించె విధానం వల్ల యానిమేటర్లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యల పరిష్కా రానికి తక్షణమే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. మేడి కొండూరు చర్చి దగ్గర సభకు ఉదయలక్ష్మి, ఫిరంగిపురం సమావే శానికి లూర్ధుమేరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలు ఎన్నుకున్నారు.

ఫిరంగిపురంలో

మేడికొండూరులో

నూతన కమిటీలు ఎన్నిక

ఫిరంగిపురం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా లూర్ధు మేరీ, ఏ.పార్వతి, కోశాధికారిగా దేబోర, సహాయ కార్యదర్శిగా సురేఖ, ఉపాధ్యక్షులుగా శివ పార్వతి, గౌరవ అధ్యక్షులు గా మస్తాన్ వలీని ఎన్నుకున్నారు. మేడికొండూరు నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కనకదుర్గ, ఫిరాభి, కోశాధికారి జ్యోతి, ఉపాధ్యక్షులు ఉదయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా శిరీషలను, యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బి రామకృష్ణను ఎన్నుకున్నారు.

స్థలాల గురించి జెసికి వివరిస్తున్న అధికారులు

ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జేసీ రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టరు జి.రాజకుమారి శనివారం స్థానిక అడవితక్కెళ్లపాడులోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. అనంతరం సీడ్స్ ప్రోసెసింగ్ యూనిట్, లీగల్ మెట్రాలజీ లేబొరేటరీకి వారు అడిగిన స్థలం కోసం అడవితక్కెళ్లపాడులోని అనువైన, ఖాళీగా వున్న భూములను పరిశీలించారు.కార్యక్రమంలో ఆర్డీఒ ప్రభాకర్‌రెడ్డి, లీగల్ మెట్రాలిజ డిసి, శాలిమ్‌రాజు, తహశీల్దారు కె.సాంబశివరావు హాజరయ్యారు.

అక్రమ మార్గంలో వైసిపి గెలవాలనుకుంటుంది

- మంత్రి మేరుగ నాగార్జునపై నక్కా ఆనందబాబు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు

రాబోయే ఎన్నికల్లో వైసిపి అక్రమ మార్గంలో గెలవాలని ప్రయత్నిస్తుందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు ఎంపిడిఒ కార్యాలయంలో మంత్రి మేరుగ నాగార్జున అధికార పార్టీ కార్యకర్తలు, బూత్‌లెవల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించటంపై నియోజక వర్గ ఇఆర్ఒ, జెడ్పీ సిఇఒ మోహనరావును శనివారం జెడ్పీలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు జరుగుతున్నాయని, అయితే మంత్రి నాగార్జున కార్యకర్తల సమావేశంలో వేమూరు నియోజక వర్గంలో మండలానికి 4వేల చొప్పున టిడిపి ఓట్లు తొలగించాలని చెప్పాడన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ సమావేశం నిర్వహించటం చట్ట విరుద్ధమని, అంతే కాకుండా ఎన్నికల్లో గెలుపు కోసం అక్రమ మార్గాలు అనుసరించాలని ప్రయత్నిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి పని అయిపోయిందని, అందుకే ఇలాంటి చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రతి రోజూ ఓటర్లు వారి పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అధికారులు ఇటువంటి అక్రమ చర్యలకు సహకరిస్తే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతపురంలో అధికారులపై ఈసీ చర్యలను గుర్తుంచుకోవాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించటంలో అధికారుల పాత్ర ఉంటే న్యాయపరంగానూ ముందుకువెళతామని, ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లామన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకుల చిట్టిబాబు పాల్గొన్నారు.

జెడ్పీ సిఇఒకు ఫిర్యాదు చేస్తున్న నక్కా ఆనందబాబు, చిట్టిబాబు

తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి రాజీనామా చెయ్యాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవరప్రసాద్

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి ద్వారా పొందిన ఎమ్మెల్యే పదవికి ఉండవల్లి శ్రీదేవి రాజీనామా చేస్తే బాగుండేదని వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ అభిప్రాయ పడ్డారు. రాజకీయంగా ఎటు వెళ్ళాలనేది తన ఇష్టమన్నారు. శనివారం రాజధాని ప్రాంతం వెంకట పాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమంలో డొక్కా పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ,త్వరలో జడ్పీటిసి లు,ఎంపిటిసి,కౌన్సిలర్ లు,పార్టీ మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.భక్తుల వినతి మేరకు దేవస్థానంకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కషి చేస్తామని ఆయన చెప్పారు.డొక్కా వెంట నాయుడు నాగేశ్వరరావు,జమ్ముల శ్రీనివాసరావు,ఎ జక్రయ్య,గాదె నాగేశ్వరరావు,పుట్టి సుబ్బారావు, సుంకర శ్రీనివాసరావు,కె వినోద్,ఎం వెంగలరెడ్డి,టి వర ప్రసాద్ రెడ్డి,జె ప్రశాంత్ ఉన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ మోహన్ రెడ్డి ఇంటికే

- తుళ్లూరులో రైతులతో ముఖాముఖిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో రైతులతో ముఖాముఖి కార్యక్రమం లో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అంటూ సిపిఐ నిర్వహిస్తోన్న బస్సు యాత్ర శనివారం రాజధాని గ్రామాల్లో సాగింది. కృష్ణాయపాలెం, వెంకటపాలెం, మందడం, వెలగపూడి మీదుగా తుళ్లూరు చేరుకుంది. తుళ్లూరులో సాయిబాబా గుడి వద్ద అమరావతి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివద్ధి శూన్యమన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా కేంద్రాన్ని ప్రశ్నించలేని నిస్సహాయ స్థితిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. అక్టోబర్ లో విశాఖ వెళుతున్నానని ముఖ్యమంత్రి అంటున్నారని, ఆయన ఎక్కడున్నా ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. ఇప్పటికైనా తప్పును సరిదిద్దుకొని రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతేనని ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొంత మంది రైతులు తాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. తుళ్లూరు దళితవాడకు చెందిన అసైన్డ్ మహిళా రైతు అంకం సువర్ణ కమల మాట్లాడుతూ దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని, రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ ఈ విషయమై నోరు మెదపక పోవటం ఏమిటని ప్రశ్నించారు. అసైన్డ్ రైతు మేరిగ నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండేళ్లుగా కౌలు ఇవ్వడం లేదు.దళితులు 30- 40 కిలోమీటర్లు దూర ప్రాంతాలకు ఆటో, ట్రాక్టర్లలో ప్రయాణం చేసి కూలి పనులు చేసి వస్తున్నారని అన్నారు. మందడంకు చెందిన వరలక్ష్మి మాట్లాడుతూ కోర్టు తీర్పుల కోసం వేచి చూచే పరిస్థితి లేదని రైతుల దృష్టి ఎన్నికలపై ఉందన్నారు. ఎన్నికలలో వైసిపి ని ఓడించి అమరావతిని నిర్మించే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కౌలు డబ్బులు అప్పులు తీర్చడానికి సరిపోతున్నాయని వాపోయారు. రాయపూడికి చెందిన సాహెబ్ జాన్ మాట్లాడుతూ తన కున్న ఎకరం 10 సెంట్లు రాజధానికి ఇస్తే ఎమ్మెల్యే క్వార్టర్ నిర్మించారని, కౌలు మాత్రం సక్రమంగా చెల్లించకుండా కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రైతు గోవిందమ్మ మాట్లాడుతూ, ప్రజల్లో సమస్యలపై ప్రశ్నించేతత్వం కొరవడుతోందని, కమ్యూనిస్టులు ప్రజలతో మమేకమై చేసే ఉద్యమాలు తమకు స్ఫూర్తిదాయక మన్నారు. ఉద్దండరాయునిపాలెం కు చెందిన లక్ష్మి మాట్లాడుతూ మోడీ రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రదేశంలో పంది కొక్కులు, కుక్కలు తిరుగుతున్నాయని పరిసరాలు కంప, పిచ్చి చెట్లతో ఉందన్నారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని సిపిఐ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు దుర్గా భవాని,కె వనజ,జయలక్ష్మి, జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు గణితంలో ప్రాథమిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో ఫండమెంటల్స్ ఆఫ్ మ్యాథమేటిక్స్ (గణితంలో ప్రాథమిక అంశాలు)పై శిక్షణ ఇస్తున్నట్లు ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, స్థానికులు పి.కోటేశ్వరరావు తెలిపారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. గణింతంలో నిష్ణాతులైన లెక్చరర్ ఎస్.లెనిన్‌బాబు బోధిస్తారని తెలిపారు.

తాడేపల్లిలో కబడ్డీ శిక్షణ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు కబడ్డీ శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 29వ తేదీ అంతర్జాతీయ కబడ్డీ దినోత్సవం సందర్భంగా ఆ ఆటలో నైపుణ్యం ఇచ్చేందుకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. కబడ్డీ ఒకప్పుడు ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఆడేవారని ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం చిన్న పెద్ద తేడా లేకుండా టివిల ముందు అతుక్కుపోయి శరీర వ్యాయామం లేకుండా క్రికెట్ వైపు మక్కువ చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లిప్పటికైనా కబడ్డీ ఆటకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్

విలక్షణ గ్రంథం రాఘవ పాండవీయం

ప్రజాశక్తి-గుంటూరు

మహాకవి పింగళి సూరన విరచిత ద్వర్థి కావ్యము, కవి భావ ప్రకాశికావ్యాఖ్య సహితమైన 'రాఘవ పాండవీయం' తెలుగు సాహిత్య గొప్పదనాన్ని తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బందావన్‌గార్డెన్స్, వెంకటేశ్వరస్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై 'రాఘవ పాండవీయం' గ్రంధావిష్కరణ సభ నిర్వహించారు.సాహిత్య పరంగా రాఘవ పాండవీయం పద్య కావ్యంలో రామాయణం, భారతం కథలు ప్రామాణికంగా రాసిన ఏకైక విలక్షణ కవి పింగళి సూరన్న అని ప్రస్తుతించారు.రాఘవ పాండవీయం గ్రంథం తెలుగు భాష కీర్తిని ఇనుముడింప చేసిందన్నారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ అన్నదానం వెంకట సుబ్రహ్మణ్యం గ్రంథ సమీక్ష చేశారు. కార్యక్రమంలో గ్రంథ ముద్రణ దాతలు చామర్తి పార్ధానంద ప్రసాద్, సత్య వరలక్ష్మి దంపతులు, చిలుమూరు రామలింగేశ్వరరావు, డాక్టర్ ఉయ్యూరు లక్ష్మీనరసింహారావు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు.

నేడు బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు పాత పోలీస్ స్టేషన్ మసీదు సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నారు. హైదరాబాదు జ్ఞాని ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుజాత ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత, డైరెక్టర్ గల్లా జ్ఞాన శేఖర్ అధ్యక్షతన మహోత్సవ కార్యక్రమం జరుగుతున్నట్లు విగ్రహ దాత చేబ్రోలు ఎడ్లపాటి నగర్ గ్రామ వాస్తవ్యులు గల్లా కోటయ్య కుమారుడు గల్లా జ్ఞాన ప్రకాశరావు తెలిపారు. విగ్రహావిష్కరణ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ మారుపూడి విక్టర్ ప్రసాద్ చేస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగా నాగార్జున, శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ ఏపీ యల్లిచర్ల హరిబాబు తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. చేబ్రోలు మండల పరిసర ప్రాంతాల ప్రజలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

మాతృభాషపై పట్టు కోసం వ్యాసరచన పోటీలు

- తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు
- కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, డీఈఓ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేట సమీపంలోని లింగంగుంట్ల శంకరభారతి పురం ఉన్నత పాఠశాలలో నియోజకవర్గాల వారిగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థులతో తెలుగు భాషపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎల్. శివ శంకర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలనే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు తెలుగు భాషపై నిర్వహించారన్నారు. ప్రతిభ చాటిన బహుమతులు తీసుకోవడం ముఖ్యం కాదని రచన ద్వారా తెలుసుకున్న అంశాలు ముఖ్యమని చెప్పారు. జిల్లాలోని 7 నియోజకవర్గాల నుండి తక్కువ సమయంలో విద్యార్థులను ఎంపిక చేసి వ్యాసరచన పోటీలు నిర్వహించిన జిల్లా విద్యా శాఖ అధికారి కె.శామ్యూల్‌ను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. విద్యార్థిని విద్యార్థులను 10 బృందాలుగా ఏర్పాటు చేసి తెలుగు భాషపై 100 ప్రశ్నలను సంధించారన్నారు. ఒక్కొక్క గ్రూపులో 5 మంది విద్యార్థి, విద్యార్థులు పాల్గొనడం విశేషమన్నారు. చివరి రౌండ్ తర్వాత కలెక్టర్ మరొక రౌండ్ నిర్వహించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేలా పలు ప్రశ్నలు సంధించి వారి నుండి సమాధానాలు రాబట్టారు. పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలను ఈ నెల 29 నరసరావుపేటలో నిర్వహించే కార్యక్రమంలో అందించనున్నట్లు చెప్పారు. వ్యాసరచన పోటీలలో 24 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన వినుకొండ విద్యార్థులకు, 22 మార్కులతో ద్వితీయ స్థానములో నిలచిన గురజాలనియోజకవర్గ విద్యార్థులకు, 20 మార్కులతో తతీయ స్థానములో నిలచిన నరసరావుపేట నియోజకవర్గ విద్యార్థులకు బహుమతులను కూడా అదే రోజు అందచేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విధ్యాశాకాదికారి శ్యామ్యూల్, డిప్యూటీ విద్యా శాఖాధికారి వేణు గోపాల్ పాల్గొన్నారు.

మధర్ థెరిస్సా కు నివాళి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రపంచ దేశాలు మదర్ థెరిస్సా సేవలను గుర్తించాయని అందుకే ఆమెకు సెయింట్ హోదా కల్పించారని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శనివారం స్థానిక పల్నాడు బస్టాండ్ వద్ద గల సెయింట్ మధర్ థె రిస్సా 113వ జయంతి సందర్భంగా ఆమెవిగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆమె సేవలు, త్యాగనిరతి నేటి పిల్లలు అలవరచుకోవాలన్నారు. నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. థెరిస్సా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'నాడు-నేడు తో ప్రభుత్వ వైద్యశాలలకు మహర్దశ'

ప్రజాశక్తి-ఈపూరు

నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్యశాలలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ. 6 కోట్ల నిధులతో చేపడుతున్న 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణం పూర్తయితే అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను, కాన్పుల గదిని పరిశీలించారు. వినియోగంలో లేని వైద్య పరికరాలపై ఆరా తీశారు. అలాగే ఎక్స్ రే యంత్రం మరమ్మతులకు గురవడంతో విజయవాడ పంపించి 20 రోజులైనా రాలేదని ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యేకు చెప్పారు. ఈ విషయమై ఫోన్‌ల అధికారులతో ఆయన మాట్లాడి వైద్య పరికరాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎక్సరే యంత్రాన్ని వెంటనే పంపించాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విఆర్ కు సత్తెనపల్లి రూరల్ సిఐ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రూరల్ సిఐ చిట్టెం కోటేశ్వరరావును విఆర్ కు పిలిచారు. ఐదు నెలలకే రూరల్ సిఐ వి ఆర్ కు వెళ్ళ టంతో పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. గుంటూరు పోలీస్ కంట్రోల్ రూమ్ లో సిఐ గా పనిచేస్తున్న పి.ప్రేమ య్యను సత్తెనపల్లి రూరల్ సిఐ గా నియమిస్తూ గుంటూరు రేంజ్ ఇ జీ పీ పాల్ రాజ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాచర్ల రూరల్ పరిధి గ్రామాలైన రాయవరం, ఆత్మకూరు, పోలేపల్లి, తేరాలలలో శనివారం పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శనివారం కలిశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, సత్తెనపల్లి డివిజన్ కార్యదర్శి నూరు భాషా సైదులు, పట్టణ కార్యదర్శి దోకిన పాపారావులు లక్ష్మీనారాయణను కలిసి నిర్మాణ కార్మికుల సమస్యల గురించి ఆయనకు వివరించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుండి రూ.669 కోట్లు దారి మళ్లించి కార్మికుల పొట్టకొట్టారని సీఎం జగన్‌పై ప్రసాదరావు విమర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి నిర్మాణం నుండి కార్మికుల సం క్షేమం కోసం ఒక శాతం రుసుం వసూలు చేసి సంక్షేమ నిధికి జమ చేస్తారని, ఆ నిధిని కార్మికుల వైద్య ఖర్చులకు, పిల్లల చదువులకు,పిల్లల చదువులకు, లేదా ఎవరైనా కార్మికుడు మరణిస్తే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. కానీ, వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ నిధిని దారి మళ్లించారని అన్నారు. కరోనా సమయంలో ప్రతి కార్మికునికి లక్ష రూపా యలు ఇస్తానని వాగ్దానం చేసి కూడా ఇవ్వలేదని, ఎంతోమంది కార్మికుల ఆర్థిక మరణానికి ముఖ్యమంత్రి కారణమ య్యాడని విమర్శించారు. కార్మిక నాయకులతో కన్నా మాట్లాడుతూ భవిష్యత్‌లో వారు చేపట్టే ఉద్యమానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భవన నిర్మాణ కార్మికులకు హామీ ఇచ్చారు.

కన్నా లక్ష్మీనారాయణకు సమస్యలు వివరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అరుదైన గుండె శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

హైదరాబాద్,విజయవాడ వంటి మహానగరాలలో జరిగే అరుదైన గుండె శస్త్ర చికిత్సలు పల్నాడు జిల్లాలో తమ హాస్పిటల్ లో నిర్వహించడం పట్ల తమకు ఎంతో గర్వంగా ఉందని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కారసాని మాట్లాడుతూ వినుకొండకు చెందిన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ ఛాతి నొప్పితో తమ హాస్పిటల్ కి వచ్చాడని ప్రాథమిక పరీక్షలలో గుండెల్లో రక్తనాళం గడ్డకట్టి ఉండటాన్ని గమనించామన్నారు. వెంటనే ఆలస్యం చేయకుండా శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందని చెప్పి హాస్పిటల్లో ఈ నెల 24 న ఆ వ్యక్తికి అరుదైన (డ్రగ్ కోటెడ్ బెలూన్) యాంజియోప్లాస్టీ చికిత్స ద్వారా కేవలం 20 నిమిషాల్లోనే శస్త్ర చికిత్స ముగించామన్నారు.

ప్రస్తుతం ఉపాధ్యాయుడు కష్ణమోహన్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ కారసాని చెప్పారు. స్టంట్ అమర్చకుండా ఆస్థానంలో డ్రగ్ కోటెడ్ బెలూన్ ద్వారా చికిత్స చేయడం జరిగింది అన్నారు. ఈ ప్రక్రియను ఐవియూఎస్ సహాయంతో చేశామన్నారు. స్టంట్ అమర్చకుండా యాంజియోప్లాస్టీ నిర్వహించడం వలన రక్తనాళం తిరిగి మూసుకుపోయే అవకాశాలు చాలా తక్కువగా ఉంటుందన్నారు. అంతే కాకుండా రక్తం వ ల్చ బ డ డా ని కి వినియోగించే ఔషధాలను తక్కువ మోతాదులో తక్కువ కాలం వినియోగిస్తే సరిపోతుందన్నారు. యాంజియోప్లాస్టీ ద్వారా గుండె శస్త్ర చేయడం పల్నాడు లో ప్రథమం అన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి,పక్కన చికిత్స పొందిన ఉపాధ్యాయుడు కృష్ణ మోహన్

అలసట, కళ్ళు తిరగటాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

అలసట, కళ్ళు తిరగటం, విపరీతంగా చెమటలు పట్టడం వంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు తప్పనిసరిగా గుండె వైద్యున్ని సంప్రదించి విలువైన జీవితాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ కారసాని అన్నారు. గుండెపోటు అనేది కేవలం గుండె వద్దే రాదని గుండె నుండి ప్రధాన రక్త నాళాల ద్వారా రక్తం సరఫరా అయ్యే ప్రధాన భాగాలు అయిన బొడ్డు, బొడ్డు పైభాగం చెవులు కింద ఎక్కడైనా గుండెపోటు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవల కాలంలో 30 నుంచి 45 ఏళ్ల వయసు యువత గుండెపోటు బారిన పడుతున్నారన్నారని విచారం వ్యక్తం చేశారు. గ్యాస్ట్రబుల్ అనిపించేలా ఉన్న ప్పటికీ అది ఖచ్చితంగా గ్యాస్ట్రబుల్ అయి ఉండదన్నారు. ప్రజలు ధూమ మద్య పానాలకు దూరంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు 29 లోగా వివరాలు అందజేయాలి

జిల్లా విద్యా శాఖ అధికారి కె.శామ్యూల్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వచ్చే నెల 5న జిల్లా స్థాయిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్లు మండల విద్యాశాఖ అధికారులు ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు అర్హులైన వారిని అదేవిధంగా ప్రభుత్వం ఎంపిక చేసి ఆయా కమిటీల ద్వారా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు ఈ నెల 29వ తేదీ లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వివరాలు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

టిడిపి అనుబంధ కమిటీలు నియామకం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా అనుబంధ కమిటీలను పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవి ఆంజనేయులు నియమించారు. సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన వారిని నియమించారు.పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గా గుంటూరు ఆశీర్వాదం, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు గా బొజ్జ కాంతారావు, మురికిపూడి వేణు కన్నయ్య, పల్నాడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గా డి వెంకటనారాయణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ కార్యదర్శులుగా పాలపాటి వినోద కుమార్,తోట శ్రీనివాసరావు లను నియమించారు. పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులుగా గన్నమనేని శ్రీనివా రావు, పల్నాడు జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు గా కోయ లక్ష్మయ్య, పల్నాడు జిల్లా రైతు కార్యదర్శిగా కొదమాల కోటేశ్వరరావు, పల్నాడు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గా పచ్చ సుధీర్ , పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శిగా ముత్తినేని నరేంద్ర,కోటా జోసెఫ్, పల్నాడు జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు గా షేక్ చిన్న మస్తాన్ , పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా అమ్మిశెట్టి నాగార్జున లను నియమించారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

చంద్ర ప్రమీల,నల్లపాటి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని ట్రస్ట్ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. రొంపిచర్ల మండలం గోగులపాడుకి చెందిన వృద్ధులకు వైద్యుల సిఫార్సు మేరకు కళ్ళజోళ్ళను శనివారం స్థానిక అరండల్ పేటలో తన కార్యాలయంలో పంపిణీ చేసినట్లు చెప్పారు.

'నెమరు' పుస్తకావిష్కరణలో పాల్గొన్న సజ్జల రామకృష్ణారెడ్డి

ముక్కుసూటిగా వ్యక్తపరిచే కపర్థి

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శనివారం రాత్రి 'ప్రజాస్వామ్యం-ప్రస్తుత పరిస్థితులు' అశంపై ఎంవిఎస్ కపర్థి శతజయంతి స్మారకోపన్యాస సభ నిర్వహించారు. స్థానిక శానససభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. సజ్జల తెనాలి రాక సందర్భంగా వైసిపి నాయకులు నందివెలుగు నుంచి కళాక్షేత్రం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అంశంపై గాని, ఒక వ్యక్తిపైగాని విమర్శైనా, పొగడ్తైనా ముక్కు సూటిగా వ్యక్తపరచగలిగిన స్వభావం కపర్థికే సొంతమన్నారు. ప్రజాస్వామ్యం- ప్రస్తుత పరిస్థితులు అంశంపై సభలో మందలపర్తి కిషోర్, డివి విఎస్ శర్మ, తల్లావఝల శివాజి, ఆర్వీ రామారావు ప్రసం గించారు. సభలో 'నెమరు' పుస్త కాన్ని సజ్జల ఆవిష్కరించి తొలి కాపిని వాణిదేవికి అందించారు. కార్య క్రమంలో గిరిజ, కపర్థి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెనాలిలోని కొత్తపేటలో పర్యటిస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-తెనాలి

పురపాలక సంఘ నిధులతో పట్టణంలో చేప ట్టిన వివిధ రకాల అభి వృద్ధి పనులను చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం శనివారం పరిశీలించారు. స్థానిక కొత్తపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తూర్పు వైపున నిర్మాణంలో ఉన్న సైడ్ డ్రెయిన్లు పరిశీలించారు. అలాగే, పాత ప్రభుత్వ వైద్యశాల వెనుక రోడ్డులో స్ట్రీట్ లైట్ ల సమస్య ఉన్నట్లు స్థానికులు ఫిర్యాదు చేయ డంతో వాటిని కూడా పరిశీలించారు. తక్షణమే వాటికి మరమ్మ తులు చేయాలని, అభివృద్ధి పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఆమె వెంట మున్సి పల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ అనూష, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు.

చంద్రబాబును సన్మానించిన కోవెలమూడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ విస్తతస్థాయి సమా వేశంలో "బాబు ష్యూరిటీ,-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్య క్రమంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని టిడిపి పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోవెల మూడి రవీంద్ర శనివారం సన్మానించారు. తిరుమల తిరుపతి దేవస్థాన శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదం అందచేశారు.

వికలాంగ యువకునికి ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వికలాంగ యువకుడు మాచర్ల రాజారత్నంకు శనివారం ట్రై సైకిల్ ను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న రాజారత్నంకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ ѕ రూ.9,000 విలువైన ట్రై సైకిల్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

అభివృద్ధి పనులు ఎజెండాగా

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- మేడికొండూరు

మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాల అభివృద్ధి పనులు ఎజెండాతో జరిగింది. ఎంపీపీ మన్నవ స్వప్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో, గత మాసంలో జరిగిన సమా వేశంలో, వివిధ శాఖల అధికారుల దష్టికి తీసుకు వచ్చిన పలు రకాల సమస్యలు ఏ మేరకు పూర్తి చేసిందనే వివరాలు ఎంపీడీవో ప్రభాకర్ రావు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ప్రస్తుతం శాఖల వారీగా అధికారులు తమ నివేదికలు తెలిపారు. అదేవిధంగా సిరిపురం గ్రామంలో జల జీవన్ పథకాన్ని గ్రామ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు అమలు చేస్తే గ్రామంలో అందరికీ తాగునీరు పుష్కలంగా అందుతుందని సిరి పురం ఎంపీటీసీ భర్త రన్ను హుస్సేన్ తెలిపారు. పేరేచర్ల, మేడికొండూరు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు

విరిగి, పక్కకు ఒరిగి, ఉన్న వాటిని వెంటనే మార్చాలని ఆయా గ్రామాల సర్పంచులు పూల నాగమణి, దేవం కొండ రాజ్ కుమార్లు తీసుకువచ్చారు. దీనిపై స్పం దించిన విద్యుత్ శాఖ ఏఈ నాగరాజు మాట్లాడుతూ వెం టనే వాటిని పాతవి తొలగించి కొత్త ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను గుర్తించి వాటికి నూతనంగా బడ్జెట్ ను ప్రక టించారు. కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య, ఎంపీడీవో ప్రభాకర్ రావు, మండలంలోని పలు శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మారుతి ఫౌండేషన్ విరాళం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అని ప్రపంచానికి చాటి చెప్పిన మాతృమూర్తి" మదర్ థెరిస్సా అని మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు అన్నారు. శనివారం ఎంటిఎంసి పరిధి లోని కొలనకొండ మారుతి ఎవెన్యూ ప్రాంగణంలో ఉన్న మదర్ థెరిసా విగ్రహానికి జంగాల సాంబశివరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లిటిల్ సిస్టర్ వృద్ధాశ్రమానికి రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడారు. కార్య

లిటిల్ సిస్టర్ వృద్ధాశ్రమానికి రూ.20 వేలు విరాళం చెక్కును అందజేస్తున్న జంగాల సాంబశివరావు

క్రమంలో సిటీ న్యూస్ ఎడిటర్ కొలికపూడి రూపస్, వడ్డేస్వరపు స్టాలిన్, రాజేంద్ర, నాగరాజు, శ్రీను, ఈశ్వర్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ డ్రైన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మం డలం దొప్పల పూడిలో శనివారం ఎస్సీ కాలనీలో నూతనంగా రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు డ్రైన్ ను ఎమ్మె ల్యే కిలారి వెంకట రోశ య్య శంకుస్థాపన చేశా రు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల నిధు లతో ఎస్సీ కాలనీ సి సి డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 22వ బ్యాచ్‌కు చెందిన 40 మంది మహి ళలకు శనివారం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమలో సృజనాత్మకత పెంపొందించుకుని సొంతంగా ఎదగ గలమనే ధీమా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.రాష్ట్ర టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర టీడీపీ మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల పాల్గొన్నారు.

గౌడ సంంఘం మండల అధ్యక్షునిగా మల్లాల

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్: గౌడ సంంఘం సత్తెనపల్లి మండల అధ్యక్షునిగా మాల్లాల శివరామకృష్ణ నియమితు లయ్యారు. సత్తెనపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గౌడ్ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్య క్రమం శనివారం జరిగింది. జై గౌడ్ రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. జాతీ య అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు, రాష్ట్ర అధ్య క్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు.

ముప్పాళ్లలో 'ప్రజాబాట'

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండల కేంద్రంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శిరిగిరి పవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఇంటింటికి పవనన్న ప్రజాబాట అనే కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పారావు పాలొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను పార్టీ మేనిఫెస్టోలో కరపత్రాల రూపంలో ఇంటిఇంటికి అందించారు.

నల్లపాటి వ్యాఖ్యలను ఖండించిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా: ఇటీవల రెండు రోజులపాటు పల్నాడు జిల్లా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమా వేశాలు జరిపిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిపై, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పై టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు ఖండించారు. స్థానిక గుంటూరు వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.

ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్ : ర్యాగింగ్ , ఈవ్ టీజింగ్ లాంటి చర్యలు చట్టరీత్యా నేరం అని అటువంటి ఘట నలకు విద్యార్థులు ఎవరు పాల్పడవద్దని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ అన్నారు . శని వారం ఆయన స్థానిక రాఘవేంద్ర బాలకుటీర్ , వాసవి జూనియర్ కళాశాలలో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాటాడుతూ విద్యా లయాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పాల్పడటం చట్టరీత్యా నేరం అవుతుందని అన్నారు.

మండల లీగల్ సెల్ సర్వీసెస్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోగల మండల లీగల్ సెల్ సర్వీసెస్ సర్వసభ్య సమావేశం శనివారం మంగళగిరి కోర్టులో జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు అధ్యక్షత వహించి మాటా డారు. సెలబ్రేషన్ ఆఫ్ ఎలిమినేషన్ ఆఫ్ బాల కార్మికుల గురించి, వారి హక్కుల గురించి వివరించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్ టి, బీసీ వర్గాల వారికి రాజ్యాంగం ప్రకారం వారికి అందవలసిన ఫలాలు వివరించారు. వికలాంగులకు వంటరి మహిళలకు, అట్టడుగు వర్గాలకు, నిరక్షరాశులకు రాజ్యాంగం కల్పించిన అవకాశాలను, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ ఈ సమావేశంలో మండల లీగల్ వాలంటీర్స్ ఎం రామ్మూర్తి, డి నరసయ్య, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం రాజశేఖర్ బాబు, స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

కంచర్ల కాశయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వారం రోజుల క్రితం సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య యాక్సిడెంట్ జరిగి కాలు తొంటి భాగంలో ఎముక విరిగి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి శనివారం ఎం.టి.ఎం.సి పరిధిలోని కొలనుకొండ కాశయ్య నివాసంలో ఆయనను పరామర్శించి,ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వైసిపి కొలనుకొండ నాయకులు నూతక్కి శ్రీనివాసరావు, నాగరాజు, ఉన్నారు.

సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-తెనాలి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపికి సేవలు అందించిన వరికూటి సోమయ్య మృతి అత్యంత బాధా కరమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. కొల్లిపర మండలం అత్తోట గ్రామ ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుతం పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతున్నారు. శనివారం ఆక స్మికంగా మృతి చెందారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యా లయంలో సోమయ్య చిత్రపటానికి టిడిపి నాయకులు నివాళులర్పించారు.

పేద కుటుంబానికి సహాయం

ప్రజాశక్తి-మంగళగిరి

విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, బీసీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మంగళగిరిలోని కరి వేపాకు బజారులోని నిస్సహాయ స్థితిలో కుటుంబానికి నిత్యావసర సరుకులు, గ్యాస్ బండ, గ్యాస్ పొయ్యి పం పిణీ చేశారు. జీవనోపాధి నిమిత్తం ఉద్యో గాన్ని కూడా ఏర్పాటు చేసి వారి కుటుంబానికి బీ.సీ సం క్షేమ సంఘం, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ అండగా నిలి చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ , విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ సిఇఒ కాగితాల స్వాతి గౌడ్ , నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరు వీధుల కిరణ్, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్య నారాయణ, మధు వెంకటేశ్వరరావు , నాగబాబు పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టర్ సాదియాకు రోటరీ క్లబ్ సత్కారం

ప్రజాశక్తి-మంగళగిరి

ఆసియన్ యూనివర్సిటీ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి మొదటి స్థానంలో నిలిచిన సాదియా ఆల్మాస్‌కు శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సదరు టోర్నమెంట్‌లో స్క్వాట్ 142.5కేజీ , బెంచ్‌ప్రెస్ 62.5కేజీ, మరియు డెడ్‌లిఫ్ట్ 135 కెజీ, టోటల్ 340 కిలోలు లిఫ్ట్ చేసిన ఆల్మాస్ సాదియాకు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఏషియన్‌యూనివర్సిటీస్ టైటిల్‌తో పాటు ట్రోఫీ లభించిందని కోచ్ సందాని తెలిపారు. ఈసందర్భంగా సాదియా ఆల్మాస్ మాట్లాడుతు అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి రోటరీ మరియు రెడ్‌క్రాస్ సంస్థలు తనకు అందిస్తున్న ప్రోత్సాహం మరియు సహాయ సహకారాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి బ్రాంచ్ ఛైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి మాట్లాడుతు సాదియా ఆల్మాస్ మరెన్నో బహుమతులు సాధించి దేశ ప్రతిష్టను పెంచాలని కోరారు. రోటరీ క్లబ్ సెక్రెటరీ ఆర్‌టిఎన్ గాజుల శ్రీనివాసరావు మాట్లాడుతు సాదియాకు ఆర్థిక సాయం చేయడానికి రోటరీ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో అందె మురళి, రెడ్ క్రాస్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో ఓనం వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ఇది అతిపెద్ద వ్యవసాయ పండుగని తెలిపారు. పండుగలో భాగంగా చక్కని పూల హారములతో కూడిన ముగ్గులు వేయడం, సర్పాకారపు పడవ పందెములు, కైకొట్టికలి అనే నత్యము వేస్తారని తెలిపారు. వినాయక చవితికి గణేషుని బొమ్మలను ప్రతిష్టించినట్లుగా ఓనం సమయంలో కేరళ ప్రజలు త్రిక్కకర అప్పన్(వామనుని రూపంలో ఉన్న విష్ణుమూర్తి)ని వారి ఇళ్లలో ప్రతిష్టిస్తారని విద్యార్థులకు తెలియజేసారు. విజ్ఞాన్స్ వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ ఓనం పండుగలో భాగంగా కేరళలోని దేవాలయాల ఎదుట ఒక తాటిచెట్టు చుట్టూ కొయ్య దుంగలను నిలబెట్టి ఎండు తాటి ఆకులతో కప్పుతారని తెలిపారు. త్యాగము చేసి మహాబలి నరకమునకు వెళ్లిన దానికి గుర్తుగా ఒక కాగడాతో దానిని వెలిగించి బూడిద చేస్తారని తెలియజేసారు. యూనివర్సిటీలో విద్యార్థులు ప్రదర్శించిన నత్యాలు అలరించాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎంలో అంతర్జాతీయ సమ్మేళనం

16 దేశాల నుండి 62 మంది ఆచార్యులు హాజరు

పరిశోధన అంశాలపై ఎయిమ్స్ ఎపిఎస్‌ఆర్‌ఎం ఎంఒయు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

ఏపీ ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యావిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ స్థాయి ప్రిన్సిపాళ్ల సమ్మేళనం జరిగింది. 16 దేశాల నుంచి 62 మంది ప్రిన్సిపల్స్, ద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు సమ్మేళనానికి విచ్చేశారు. అంతర్జాతీయంగా వివిధ విద్యా సంస్థల్లో అమల్లో ఉన్న విద్యావిధానం, బోధనా పద్ధతులపై నిపుణులు చర్చించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సదస్సుకు మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠీ ముఖ్య అతిథిగా హాజరై నదస్సులో ప్రసంగించారు. ంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న బోధనా పద్ధతులను భారత్ అందిపుచ్చుకుని అగ్రపథాన పయనిస్తుందన్నారు. విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రమేష్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒ తెంటు అనిల్ కుమార్ గౌరవ అతిథులుగా హాజరై విలువైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎయిమ్స్, ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీల మధ్య మెడికల్ రీసెర్చ్, హెల్త్కేర్ అంశాల్లో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. ఎంవోయూ పత్రాలపై ఎస్‌ఆర్‌ఎం వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠీలు సంతకాలు చేశారు. అంతర్జాతీ యంగా పేరున్న వివిధ దేశాల విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ పలువురు విద్యావిధానం, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభిరుచులు, ఉన్నత విద్య అవసరాలపై ప్రసంగించారు. నేపాల్, దుబాయ్, శ్రీలంక, జింబాబ్వే, బహ్రెయిన్, బంగ్లాదేశ్ తదితర దేశాల విద్యా నిపుణులు విలువైన సూచనలు అందించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రిన్సిపల్ సమ్మేళనాన్ని నిర్వహించడంలో ఏపీ ఎస్‌ఆర్‌ఎం ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ హయ్యర్ స్టడీస్ విభాగం చూపిన చొరవను పలువురు విద్యావేత్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, డీన్లు డాక్టర్ రంజిత్ థాపా, డాక్టర్ మహేశు క్మార్, డాక్టర్ మన్నాథన్, ఐఆర్ అండ్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో పరిశోధనలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ముఖ్య అతిథిని సన్మానిస్తున్న కాలేజి యాజమాన్యం

ఆధునిక జీవితంలో అభివృద్ధికి అవసర మైన భారీ పరిశ్రమలు, వివిధ ప్రాజెక్టుల నిర్మాణాల ఆవశ్యకత ఎంతో ఉందని, దాని వల్ల వాతావరణంలో ఏర్పడే కాలుష్యాన్ని నివారించి, మానవ జీవన ప్రమాణాన్ని పెంచే దిశగా విద్యార్థులు రసాయన శాస్త్రంలో పరిశోధనలు చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖ, అటవీ వాతావరణ మార్పు విభాగం విజయవాడ ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయ జాయింట్ డైరెక్టర్, సైంటిస్ట్ డాక్టర్ సురేష్‌బాబు పసుపు లేటి పేర్కొన్నారు. శనివారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో పర్యావరణ ప్రభావం అనే అంశంపై జరిగిన సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి కారకానికి అవసరమైన భారీ ప్రాజెక్టులు, పరిశ్రమలు, రహదారుల నిర్మాణాలు చేపట్టటం ద్వారా పర్యావరణంలో కలిగే అసమతుల్యతలను వివరిస్తూ వాటి అధ్యయనానికి అంచనాలను పరిశీలన చేసే విధానాన్ని, వాటిని అధిగ మించేందుకు విద్యార్థులు చేపట్టాల్సిన శాస్త్రీయ పరి శోధనలను వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థల నివేదికల ప్రకారం వాతావరణ కాలుష్యం వల్ల మానవుని మరణాలలో 23 శాతం మంది ప్రజలు వివిధ అనారోగ్యాల వల్ల మృత్యువాత పడుతున్నారని, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇంధన రహిత వాహనాలను, వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి నూతన పరికరాలుగా మార్చి వాడుకలోకి తీసుకు రావటం అవసరం అన్నారు. ఫ్యాక్టరీల ద్వారా వెలువడే కాలుష్యాన్ని నియంత్రించే ందుకు కేంద్రప్రభుత్వం అనేక పరిశోధనలు చేపడు తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సి.వి.సుబ్రహ్మణ్యం, అల్మనీ కోఆర్డినేటర్ డాక్టర్ స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను ముంచెత్తుతున్న బయో ఉత్పత్తులు

వీక్షణం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో బయో ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అనుమతి లేకుండా బయోస్టిమ్ లెంట్స్ తయారీ,విక్రయాలపై విజిలెన్స్ అధికారులు దృష్టిసారించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పలు దుకాణాల్లో అక్రమ విక్రయాలను గమనించారు. గత వారం రోజుల్లో జిల్లాలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. కాలం చెల్లిన ఉత్పత్తులను పలు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. పొన్నూరుకు సమీపంలోని కంటేపూడి,మోదుకూరు గ్రామాల్లో రెండు రోజుల క్రితం రూ. 5.47 లక్షల విలువ గల బయో స్టిమ్ లెంట్స్ విజిలెన్స్ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కాలం చెల్లిన బయో స్టిములేంట్స్ ను కొత్త లేబుల్స్ , స్టిక్కెరింగ్ చేసిన బాటిల్స్ లో అమ్ముచున్నారని, కొన్ని బ్రాండ్స్ బయో స్టిములెంట్స్ ను ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తయారు చేసి రైతులు మోసగిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ ఆదేశాలతో విజిలెన్సుఅధికారులు కొరఢా ఝులిపిస్తున్నారు. ఈరెండు గ్రామాల్లో 9 రకాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుంటూరు రూరల్ మండలం గోరంట్లలో రూ.10.70 లక్షల విలువైన11 రకాల బయో స్టిమ్ లెంట్స్, వాటికి ఉపయోగించే ముడిసరుకులను, తయారీ, ప్యాకింగ్ మరియు సీలింగ్ మెటీరియల్స్ ను సీజ్ చేశారు. బాపట్ల జిల్లా కర్లపాలెంలో రూ. 32.61 లక్షల విలువ గల బయో స్టిమ్ లెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ ముసుగులో అనేక నకిలీ కంపెనీల ఉత్పత్తులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. గత కొంత కాలంగా బయో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వ్యాపారం జోరుగా సాగుతోంది. దీనిని ఆసరాగా చేసుకొని పలువురు నకిలీ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకు వస్తున్నారు. అసలు కంపెనీలకు ధీటుగా నకిలీ ఉత్పత్తులతో రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. ప్రస్తుతం 90 కంపెనీలకు చెందిన 416 బయో ఉత్పత్తులు మార్కెట్లో ఉన్నాయి. కొన్ని కంపెనీలకు అనుమతి లేకుండానే ఉత్పత్తులను మార్కెట్లో విడుదల చేస్తున్నారు. ఏటా రూ.200 కోట్ల వరకు బయో ఉత్పత్తుల వ్యాపారం సాగుతోంది. పల్నాడు, గుంటూరు జిల్లాలో వాణిజ్య పంటలు ఎక్కువగా పండించడం వల్ల ఎరువులు, పురుగు మందుల వినియోగం కూడా ఎక్కువగా ఉంటోంది. గుంటూరు పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న నకిలీ ఉత్పత్తులు ఎక్కువగా గుంటూరు, పల్నాడు జిల్లాలకు వస్తున్నాయి. నకిలీ బయో పెస్టిసైడ్స్ వినియోగం వల్ల పంటలు దెబ్బతింటున్నాయి. బయో ఉత్పత్తుల్లో ఎక్కువగా జిబ్రా లిక్ యాసిడ్ వల్ల పంట కాపు ఏపుగా పెరిగినా దిగుబడి రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒక కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోగా పేరు మార్చి పరిసరాల్లోనే మరో కంపెనీని ప్రారంభించడం బయో ఉత్పత్తుల తయారీదారులకు పరిపాటిగా మారింది. గ్రామాల్లో ఎరువులు, పురుగు మందుల దుకాణాల వారు రైతుల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకుని డిఎపి, యూరియా కొనుగోలు సమయంలో బయోలు కూడా కొనుగోలు చేయాలని షరతు పెడుతున్నారు. బయో కంపెనీలు ఇచ్చే బంపర్ ఆఫర్లతో వ్యాపారులు రైతులకు వీటిని ఇట్టే అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

వివిఐటిలో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రం హీరో సందడి

ప్రజాశక్తి-తెనాలి

విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న హీరో నవీన్

వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వివిఐటి) కళాశాల నంబూరులో శనివారం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రం హీరో నవీన్ సందడి చేశారు. అనుష్క శెట్టి నవీన్ పోలిశెట్టి హీరో, హీరోయిన్లుగా యూవీ క్రియేషన్స్ పతాకంపై పి.బాబు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం వచ్చేనెల 7న విడుదల కానున్న సందర్భంగా చిత్రం ప్రచారం నిమిత్తం వివిఐటికి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు సెల్ఫీలకు ఫోజులిచ్చారు. అలాగే విద్యార్థులతో కలిసి హీరో నవీన్ డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాష్టమి రోజున చిత్రం విడుదల కానుందని, కొత్త సందేశంతో తెరకెక్కిన చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.